రంగస్థలి ఆధ్వర్యంలో జాషువా జయంతి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: మానవత్వాన్ని ప్రబోధించిన మహాకవి పద్మ భూషణ్ గుర్రం జాషువా అని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలోని రంగస్థలి కార్యాలయంలో గుర్రం జాషువా జయంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ అంటరానితనానికి అడ్డుకట్ట వేసి, మానవత్వాన్ని ప్రబోధించిన మహాకవి గుర్రం జాషువా అన్నారు. కుల మతాలు కాదని, మనుషుల్లో మానవీయ విలువలు పెరగాలని, ఎన్నో కవితలు, కథలు, నవలలు రచించి, ప్రజాదరణ పొందిన కవిగా కీర్తిగాంచారని తెలిపారు. ఆయన రచించిన గబ్బిలం సాహిత్య సంపుటి జనజీవన స్రవంతికి ఒక నీతినీ ఆదర్శాన్ని అందించిందన్నారు. తిరుపతిలో ఆయనను ఏనుగుపై ఊరేగించి కవికోకిల బిరుదు ప్రధానం చేశారని గుర్తు చేశారు. ఆయన రచించిన సత్య హరిచంద్ర నాటకంలోని పద్యాలను నేటికీ నిరంతరం కళాకారులు ఆలపిస్తుంటారని చెప్పారు. అప్పటి ఆంగ్ల ప్రభుత్వం ద్వారా రావు బహదూర్ బిరుదును అందుకున్న జాషువా చిరస్మరణీయుడు అన్నారు. జాషువా చిత్ర పటానికి పుష్పాంజలి అర్పించిన వారిలో కేఎన్ రాజా, అక్కిపల్లి మునికృష్ణ యాదవ్, విజయ్ కుమార్, సిద్దేంద్ర శర్మ, జీఎన్ కోటేశ్వరరావు, తొండమనాటి సుబ్రమణ్యం రెడ్డి, కొండె చెంగారెడ్డి, శాంబోల హరీ, పలువురు కళాకారులు ఉన్నారు.

సమాజాన్ని మేల్కొలిపిన దార్శనికులు జాషువా

జాషువా సంస్మరణ పుస్తకావిష్కరణ వక్తలు

విశాలాంధ్ర-తిరుపతి: సమాజంలోని అసమానతలపై తన కలంతో రచనల ద్వారా దురాచారాలను ప్రశ్నించి ఆలోచింపజేసిన దార్శనికులు కవి గుర్రం జాషువా అని విశ్రాంత ఆచార్యులు గార్లపాటి దామోదర నాయుడు కొనియాడారు.గురువారం గుర్రం జాషువా 128 వ జయంతి సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని బైరాగిపట్టెడలోగల ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో జాషువా సంస్మరణ పుస్తకావిష్కరణ జరిగింది.గాయకులు బొందు రామచంద్రారెడ్డి సంస్మరణ ప్రబోధ గీతంతో ప్రారంభంకాగా ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా అవధాని ఆముదాల మురళి సమన్వయంతో ఆత్మీయ అతిథిగా చెన్నై జనని సాహితీ సమితి ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్యలు మాట్లాడుతూ వివక్షకు గురవుతూ అణచివేయబడుతున్న ప్రజల ఆత్మగౌరవం కోసం తన రచనలతో సమాజాన్ని మేల్కొలిపిన నవయుగ కవి చక్రవర్తి జాషువా అన్నారు. పుస్తక సంపాదకులు మన్నవ గంగాధర ప్రసాద్ సమీక్ష చేస్తూ జనని పిలుపు మేరకు మూడు రాష్ట్రాల నుంచి 46 మంది కవులు, రచయితలు జాషువా సాహిత్యంపై పలు అంశాలపై వారి వారి శైలిలో ఆణిముత్యాలు లాంటి కవితలను, పద్యాలను అక్షరీకరించారని జాషువాపై నా సంపాదకత్వంలో పుస్తకం తీసుకురావడం గర్వంగా ఉందన్నారు.పుస్తకంపై ఆత్మీయ స్పందన తెలిపిన ప్రముఖ కథారచయిత పేరూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ జీవితంలో ఎన్నో అవమానాలు ఎదురైనా తెలుగు వారికి ఎన్నో ఆణిముత్యాల్లాంటి రచనలను అందించిన కవి జాషువా అన్నారు.ఈ కార్యక్రమంలో అరసం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న కవులు , రచయితలు కలువగుంట రామమూర్తి, టెంకాయల దామోదరం, వాకా ప్రసాద్, చెంచయ్య నాయుడు, రొద్దా సురేంద్ర, గండుపల్లి గోవిందయ్య, గురుదేవ్, కాంతారావు, సోమశేఖర్, బొగ్గవరపు శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

మామిడి తోటల్లో సస్యరక్షణ చర్యలు ఎంతో అవసరం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు మండల పరిధిలోని మామిడి తోటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టడంతో పాటు వాటికి అవసరమైన పోషకాలను అందిస్తే పంట దిగుబడి అధికంగా ఉంటుందని స్పీక్ అండ్ గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్స్ ఎగ్జిక్యూటివ్ మార్కెటింగ్ డెవలప్మెంట్ అధికారి తిరుమల రావు పేర్కొన్నారు శుక్రవారం నేసనూరు గ్రామంలో మామిడి తోట రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి తోటలో సస్యరక్షణ చర్యల్లో భాగంగా కొమ్మల కత్తిరింపు ఎండుకొమ్మలను తొలగించడం వంటివి ప్రధాన పాత్ర అని తెలిపారు. అలాగే మామిడి తోటల్లో అంతర్గతంగా చెట్లకు సరైన ఎరువులు అందిస్తే మంచి దిగుబడులను సాధించవచ్చు అని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే స్పీక్ గ్రీన్ స్టార్ కంపెనీవారు అందిస్తున్న పలు రకాల రసాయన మరియు ఎరువుల గురించి రైతులకు ప్రదర్శనగా చూపించి వివరించారు. ఈ కార్యక్రమంలో పిక్ కంపెనీకి చెందిన జూనియర్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్లు ముబారక్, సాయి కృష్ణ సుమారు 70 మంది రైతులు పాల్గొన్నారు.

నేడు ఐదవ విడత వైఎస్ఆర్ వాహన మిత్ర కార్యక్రమం

- కలెక్టరేట్ లో జిల్లా స్థాయి కార్యక్రమం

విశాలాంధ్ర - తిరుపతి : వైఎస్ఆర్ వాహన మిత్ర పథకాన్ని అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వరుసగా ఐదవ ఏడాది లాంఛనంగా ప్రారంభించి అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో (నేడు) సెప్టెంబర్ 29న గౌ. ముఖ్యమంత్రి జమచేయనున్నారని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.కలెక్టరేట్ లో జిల్లా స్థాయి కార్యక్రమం జరుగునని,సొంత వాహనం కలిగిన ఆటో, టాక్సీ, మ్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు ఇన్సూరెన్స్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్, మరమ్మతులు ఇతర అవసరాల నిమిత్తం ప్రభుత్వం వాహనమిత్ర పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన లబ్ధిదారులకు ఏటా రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అర్హులందరికీ పథకం అమలయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. 2023%--%24 సంవత్సరం కు సంబంధించి జిల్లాలో 11396 మంది అర్హులకు రూ. 11,39,60,000 ల లబ్ధి చేకూరనున్నదని, జిల్లా స్థాయి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

తిరుపతి మున్సిపల్ పార్కులో ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ వారు

ఉచిత కార్డియాలజీ హెల్త్ చెకప్ విజయవంతం

విశాలాంధ్ర -తిరుపతి క్రైమ్ : తిరుపతిలోని మున్సిపల్ పార్క్‌లో ఉచిత కార్డియాలజీ హెల్త్ చెకప్ క్యాంపును నిర్వహించడం ద్వారా ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థ ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ కమ్యూనిటీ హెల్త్‌కి తన నిబద్ధతను విస్తరించింది. తిరుపతి, పరిసర ప్రాంతాల నుండి 300 మందికి పైగా ప్రజలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడంతో కార్యక్రమానికి గొప్ప స్పందన లభించింది.ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ అందించే సమగ్ర కార్డియాలజీ హెల్త్ చెకప్ ప్యాకేజీలో హృదయ ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి అనేక ముఖ్యమైన పరీక్షలు ఉన్నాయి. ఈ పరీక్షలలో కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్, ఈసీజీ (ఎలక్ట్రో కార్డియోగ్రామ్), షుగర్ టెస్ట్, బ్లడ్ ప్రెజర్ టెస్ట్, కంప్లీట్ బ్లడ్ కౌంట్ టెస్ట్ మరియు లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్ ఉన్నాయి.ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుమంత్ రెడ్డి మరియు ప్రఖ్యాత కార్డియోవాస్కులర్ మరియు థొరాసిక్ సర్జన్ (సిటీవిఎస్) డాక్టర్ త్రిలోక్ పొందూరితో సహా గౌరవనీయమైన వైద్య నిపుణులను సంప్రదించడం విశేషం. వారి నైపుణ్యం మరియు అంకితభావం వ్యక్తులు వారి గుండె ఆరోగ్యాన్ని నిర్వహించడానికి లేదా మెరుగుపరచడానికి విలువైన అంతర్దృష్టులను మరియు వ్యక్తిగతీకరించిన సిఫార్సులను పొందేలా ఉపయోగపడ్డాయి.ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని ఈ హెల్త్ క్యాంపును గ్రాండ్‌గా సక్సెస్ చేయడంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తిరుపతి ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో గుండె ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడంలో ఆసుపత్రి తిరుగులేని నిబద్ధతను కలిగి ఉంటుంది అని తెలియజేసారు.

హ్యాకథాన్ 23 విజయవంతం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణం ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ -2023 కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారని కళాశాల డైరెక్టర్ విజయకుమార్ తెలిపారు. భారతదేశ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆల్ ఇండియా టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆఫ్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ -2023 కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ క్రమంలో గూడూరు పట్టణంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులపాటు నిరవధికంగా స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ -2023 నిర్వహించారు. గురువారం కళాశాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో కళాశాల డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ -2023 కార్యక్రమం ద్వారా విద్యార్థుల నుండి 35 ఉపాయాలను సేకరించి కేంద్ర ప్రభుత్వానికి అందించనున్నట్లు తెలిపారు. దేశ, రాష్ట్రాల్లో ఉన్న వ్యవస్థల్లో సమస్యలను పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. అనేక సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్వలించే నిప్పుకణిక భగత్ సింగ్: ఎమ్మెల్యే చెవిరెడ్డి

- భగత్ సింగ్ చిత్ర పటానికి పుష్పాంజలి - ఘనంగా 116వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :భారత దేశ స్వాతంత్ర్య సమరంలో వాళ్లు నన్ను చంపవచ్చు. కానీ వారు నా ఆలోచనలను చంపలేరు.నా శరీరాన్ని దహించగలరు.నా ఆత్మను దహించలేరు అన్న మాటలతో యువతలో పోరాట పటిమను రగిల్చి జ్వలించే నిప్పు కణికలా భగత్ సింగ్ మారాడని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు.భగత్ సింగ్ 116వ జయంతి సందర్భంగా గురువారం తిరుపతి రూరల్ మండలం తణపల్లి సమీపంలోని రామానాయుడు కల్యాణ మండపంలో జరిగిన జయంతి వేడుకలలో చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.అనంతరం దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్ పోరాట పటిమను ఈతరం యువత స్ఫూర్తిగా తీసుకుని ఉజ్వల భవిష్యత్తు కోసం పయనించాలన్నారు. స్వాతంత్ర్య సమరంలో రాజీ లేని పోరాటం మహా విప్లవ కారునిగా ఆంగ్లేయుల గుండెలో గుబులు పుట్టించిన గొప్ప విప్లవ కారునిగా భగత్ సింగ్ చరిత్రలో నిలిపోయారని స్పష్టం చేశారు.ఈ జయంతి వేడుకలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు,పలువురు అధికారులు పాల్గొన్నారు.

స్కిల్ హబ్‌లో విజయవంతంగా పూర్తి కావస్తున్న మొదటి బ్యాచ్ అభ్యర్థుల శిక్షణ

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో కొనసాగుతున్న స్కిల్ హబ్లో మొదటి బ్యాచ్ అభ్యర్థుల శిక్షణ విజయవంతంగా పూర్తి కావస్తోంది.చదువుకున్న నిరుద్యోగులైన యువతీ యువకులకు వివిధ పరిశ్రమల ఉత్పత్తులకు తగ్గట్టు అభ్యర్థులలో నైపుణ్యాన్ని పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా స్కిల్ హబ్లను ప్రారంభించింది.ఇందులో భాగంగానే సత్యవేడు పాలిటెక్నికల్ కళాశాలలో 2023 జూలైలో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా ఇక్కడ స్కిల్ హబ్ను ప్రారంభించారు.ఈ నేపథ్యంలో అసోసియేట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ శిక్షణ కోసం ఇంటర్,పదవ తరగతి ఉత్తీనులై రిజిస్ట్రేషన్ చేసుకున్న 30 మందిని స్కిల్ హబ్ అధికారులు ఎంపిక చేశారు.ఈ క్రమంలో జూలై ఆరవ తేదీ నుంచి స్కిల్ హబ్లో అసోసియేట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ శిక్షణను ప్రారంభించారు.శిక్షణ పొందుతున్న 30 మందికి శిక్షణ సమయంలో ల్యాప్టాప్ ఇచ్చి డేటా ఎంట్రీపై శిక్షకులు దేవరాజ్ ప్రయోగాత్మకంగా నేర్పుతున్నారు.స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చైతన్య చక్రవర్తి,స్కిల్ హబ్ ఇంచార్జ్ ప్రకాష్ నారాయణ పర్యవేక్షణలో డేటా ఎంట్రీ ఆపరేటర్ శిక్షణ కొనసాగుతోంది.శిక్షణ సమయం మూడు నెలల కాల వ్యవధిలో సమాచార నమోదు ఎలా చేయాలో పూర్తిస్థాయిలో అభ్యర్థులకు శిక్షణ ఇస్తున్నట్లు సంబంధిత స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చైతన్య చక్రవర్తి పేర్కొన్నారు.ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు శిక్షణ కొనసాగుతుందన్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న వారికి స్కిల్ హబ్ ద్వారా సర్టిఫికెట్లు ఇవ్వడంతో పాటు వారికి అవసరమైన ఉపాధి అవకాశాలను కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే స్కిల్ హబ్లో శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు ఈనెలాఖరుకంతా వారి శిక్షణను విజయవంతంగా పూర్తిచేయనున్నారు.వీరందరికీ కూడా స్కిల్ హబ్ అధికారులు ఉద్యోగ అవకాశాలను శ్రీసిటీ వంటి పరిశ్రమల్లో కల్పించనున్నారు.స్కిల్ హబ్లో రెండో బ్యాచ్ అభ్యర్థులకు అక్టోబర్ 16 నుంచి శిక్షణ ఇవ్వడానికి స్కిల్ హబ్ అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.ఆసక్తి ఉన్న నిరుద్యోగులైన యువతీ యువకులు వారి ఆధార్ కార్డు,అర్హతకు సంబంధించిన సర్టిఫికెట్లతో నేరుగా స్కిల్ హబ్ కేంద్రానికి చేరుకుని అధికారులను సంప్రదించవచ్చు,లేదంటే స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చైతన్య చక్రవర్తి మొబైల్ నెంబర్ 9440374535ను సంప్రదించాలన్నారు.

నిరుద్యోగ యువతకు భగత్ సింగ్ గ్యారెంటీ ఎంప్లాయిమెంట్ అమలు చేయాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - తిరుపతి : నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న ప్రభుత్వాలపై సర్దార్ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత తిరుగుబాటు బావుటా ఎగురవేయడానికి యువత సిద్ధం కావాలని జిల్లా అధ్యక్షుడు ఎం రామకృష్ణ పిలుపునిచ్చారు.సర్దార్ భగత్ సింగ్ నూట పదహారవ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాద దాస్య శృంఖలాల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికై 23 ఏళ్ల చిరు ప్రాయంలోనే ప్రాణాలర్పించిన అమరవీరుడు షహీద్ భగత్ సింగ్ అని, నాటి బ్రిటీష్ పాలకులు భగత్సింగ్, రాజ్గురు, సుఖదేవ్ లను లాహెూర్ జైలులో ఉరితీశారనీ, పరాయి పాలకులను దేశం నుండి తరిమికొట్టాలనే ఆకాంక్షతోనే ఆగిపోకుండా స్వతంత్ర భారతదేశంలో ఎలాంటి విధానాలు అవలంబిస్తే ప్రజలకు మేలు కలుగుతుందనే విషయంలోనూ సమగ్ర దృక్పథం కలిగిన కొద్దిమంది స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో భగత్సింగ్ ఒకరని, యుక్త వయస్సులోనే స్వాతంత్ర్యోద్యమం పట్ల ఆకర్షితుడయ్యారని. 'పంజాబ్ కేసరి' లాలా లజపతిరాయ్ నాయకత్వంలో నాడు ఉధృతంగా కొనసాగుతున్న విప్లవకర ఉద్యమాల్లో భగత్సింగ్ చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. నాటి యువతను ఉత్తేజపరిచిన నౌజవాన్ భారత్ సభ, హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్ కార్యక్రమాల్లో భగత్ సింగ్ కీలకపాత్ర పోషించారని కొనియాడారు. భగత్ సింగ్ స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతను మోసం చేస్తూ, అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువత కలిసికట్టుగా తిప్పికొట్టాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు రామచంద్రయ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉదయ్‌కుమార్. ఏఐవైఎఫ్ నాయకులు వినయ్. ప్రసాద్ .సురేష్ ఏఐటీయూసీ నాయకుల యండి.రవి శ్రీరాములు అల్లాబక్ష హరి రవి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే చంద్రబాబు అరెస్టు: బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాజకీయ కక్షతోనే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అరెస్టు చేయించారని టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. తొట్టంబేడు మండలం పెద్దకన్నలిలో గురువారం 'బాబు కోసం మేము సైతం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కన్నలి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. పెద్దకన్నలిలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. సుధీర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి చంద్రబాబుకు మద్దతు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుంటామని ప్రజలు ముక్తకంఠంతో తెలిపారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజల్లో చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే నైపుణ్యాభివృద్ధిలో అవినీతి జరిగిందని అక్రమంగా కేసు బనాయించారన్నారు. చంద్రబాబు తన 45ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏనాడూ అవినీతికి పాల్పడలేదన్నారు. యువత భవిత కోసమే నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. చంద్రబాబు నిరంతరం రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచించారే తప్ప తన స్వార్థ రాజకీయాలు చేయలేదన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిపై నేడు జగన్ అవినీతి మరక అంటించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. జగన్ ఎన్ని కేసులు పెట్టించినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ చంద్రబాబుకు అండగా నిలవాలని సుధీర్ విజ్ఞప్తి చేశారు. ఇక నందమూరి బాలకృష్ణపై తొడకొడుతూ హేళన చేసిన బియ్యపు మధుసూదన్ రెడ్డి ఐదు నెలల తరువాత ఫ్లూట్ ఊదుకోవాల్సి వస్తుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, ప్రతాప్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మునిరాజా నాయుడు, మాజీ ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య, కాసరం భాస్కర్ నాయుడు, చంద్రారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, గుర్రప్ప, రత్నయ్య, వెంకట సుబ్బయ్య, శేషమనాయుడు, చెంచయ్య నాయుడు, రవీంద్రనాథరెడ్డి, వెంకటయ్య, బాలాజీ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలు అంతా చంద్రబాబుకు అండగా ఉంటాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వెనుకబడిన కులాలు మొత్తం చంద్రబాబుకు అండగా ఉంటామని ఆ కులాల నేతలు స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో గురువారం టీడీపీ బీసీ విభాగాల నేతలు రిలే దీక్షలు చేశారు. కులవృత్తులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. బీసీ విభాగం చేపట్టిన దీక్షలకు శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు పనబాక లక్ష్మి, జనసేన నాయకులు వినూత కోటా, ఆమె భర్త కోటా చంద్రబాబు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీసీ నేత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరథాచారి మాట్లాడుతూ గడచిన నలభై సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో బీసీల బాగోగుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారిని రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి లోకి తీసుకొచ్చిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బీసీ బంధు గణం బాసటగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పైశాచిక ఆలోచనలతో ప్రత్యర్థులను పోలీసు అండతో వేధింపులకు గురి చేసి, వారిని అంతం చేయాలనుకుంటే అది భ్రమే అవుతుందని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు పైన కక్ష పూరితంగా వ్యవహరిస్తూ, నియంతృత్వ ధోరణితో అక్రమ కేసులు పెట్టి చంద్రబాబు గారికి అవినీతి మరక అంటించాలని చూడటాన్ని ప్రపంచం మొత్తం ఖండిస్తున్నదని, రాబోయే రోజులలో జగన్మోహన్ రెడ్డి చేసే తుగ్లక్ చర్యలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని సుధీర్ రెడ్డి అన్నారు.

అక్రమ కేసులపై మూల్యం చెల్లించుకోక తప్పదు:డాక్టర్ హెలెన్

విశాలాంధ్ర- సత్యవేడు: రాష్ట్రంలో టిడిపి నాయకులపై బనాయిస్తున్న అక్రమ కేసులపై భవిష్యత్తులో అధికారపక్షం తగిన అమూల్యం చెల్లించుకోక తప్పదని టిడిపి సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ హెలెన్ స్పష్టం చేశారు.టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ డా.హెలెన్ ఆధ్వర్యంలో సత్యవేడులో పార్టీ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారంతో 20వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జి డాక్టర్ హెలెన్ మాట్లాడుతూ ప్రతిపక్షాన్ని అనుగదొక్కడానికి ప్రభుత్వం సంకల్పించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారింది అన్నారు. గతంలో ఎప్పుడూ కూడా ఏ ముఖ్యమంత్రి హయంలోనూ ఇటువంటి అనైతిక చర్యలు లేవన్నారు.రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఓటమి తప్పదని భావించే సీఎం జగన్ అక్రమ కేసులతో చంద్రబాబును అరెస్టు చేయించారని విమర్శించారు.ప్రజా వేదిక కూల్చడం నుంచి,చంద్రబాబు అరెస్టు వరకు ముఖ్యమంత్రి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఆమె విమ ర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పరమశివం, వెంకటేశు లు,నాగలాపురం టిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,మండల జనరల్ సెక్రెటరీ పార్టీ బన్,మండల క్లస్టర్ ఇంచార్జ్ యండీ కుమార్,రైతు సుబ్రహ్మణ్యం రాజు,తిరుపతి పార్లమెంట్ టిఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ పరుసు రామ్ శిల్పి,వెంబకం సర్పంచ్ తెన్నారసు. రవి,జాన్సన్, చందబాష, రుద్రయ్య,నెల్సన్ మండేలా, కుమరేసా రెడ్డి,బాబు,మధు యాదవ్,సుధ యాదవ్,మురళి, శరవణ,శరత్,పాల్గొన్నారు.

శక్తి వినాయక స్వామి ఆలయానికి కవచములు వితరణ

విశాలాంధ్ర-నారాయణవనం : మండలంలోని సముదాయం గ్రామంలో వెలిసిన టిటిడి అనుబంధ ఆలయమైన శ్రీ శక్తి వినాయక స్వామి ఆలయానికి గురువారం సముదాయం గ్రామానికి చెందిన గోవింద పండారం కుమారుడు ఏ శివలింగం కుటుంబ సభ్యులు శక్తి వినాయక స్వామి వారికి 85వేలు రూపాయలు విలువ చేసే కవచములు అర్చకులు దినేష్ కుమార్ సమక్షంలో టిటిడి అధికారులు ఏఈవో పార్థసారథి ఆలయ అధికారి నాగరాజులకు అందజేశారు. ముఖ్యమైన పండుగ పర్వదినాలలో స్వామివారికి కవచధారణ అలంకరణతో భక్తులకు దర్శనం కల్పించడం జరుగుతుందని ఆలయ అర్చకులు దినేష్ కుమార్ తెలిపారు. స్వామివారికి కవచధారణ అలంకరణలతో స్వామివారు భక్తులను విశేషంగా ఆకట్టుకోవడం తో అధిక సంఖ్యలో పాల్గొని భక్తులు దర్శించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పార్థసారథి, ఆలయ అధికారి నాగరాజు, అర్చకులు దినేష్ కుమార్, శివలింగం కుటుంబ సభ్యులుపాల్గొన్నారు.

స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం:పిన్సిపాల్

విశాలాంధ్ర - చంద్రగిరి: స్థానిక చంద్రగిరి మండలంలోని అగరాల వద్ద గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అక్టోబర్ 3 వ తేదీన 2022-23 విద్యా సంవత్సరానికి గాను పాలిసెట్ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ కాక మిగిలి ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి సంబంధించి స్పాట్ అడ్మిషన్లు జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్.సుకుమార్ తెలిపారు. ఈ అడ్మిషన్లకు పాలిసెట్ రాసి కౌన్సిలింగ్ లో సీటు రానివారు అలాగే పదవ తరగతి ఉత్తీర్ణులై ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఇఇఈ) మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఇసిఇ) కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి ఉన్నవారు ఈనెల 30వ తేదీ లోపు ప్రభుత్వ పాలిటెక్నిక్, చంద్రగిరి యందు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. తదుపరి వివరాల కొరకు 9502601571, 8019729162 ను సంప్రదించ వలసిందిగా ఓ ప్రకటనలో కోరారు.

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో

శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం శాస్త్రోక్తంగాపవిత్ర సమర్పణ జరిగింది.ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన చేపట్టారు. ఆతరువాత పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఇందులో అమ్మవారి మూలమూర్తికి, ఉత్సవర్లకు, ఉప ఆలయాలకు, పరివార దేవతలకు, విమానప్రాకారానికి, ధ్వజస్తంభానికి పవిత్రాలు సమర్పించారు. సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో రమేష్, అర్చకులు బాబుస్వామి, మణికంఠ స్వామి తదితరులు పాల్గొన్నారు.

"సీమ" కరణాలను బీసీ జాబితాలో చేర్చాలి

- కరణం, శిష్టకరణం ఐక్యవేదిక విజ్ఞప్తి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, నెల్లూరు తదితర ప్రాంతాలలో ఎక్కువ శాతం జీవిస్తున్న కరణాలను బీసీల జాబితాలో చేర్చినట్లు రాయలసీమ జిల్లాల కరణాలను కూడా బిసి జాబితాలో చేర్చాలని కరణం, సిష్టకరణం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పోలు మహంతి ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని అనేక ప్రాంతాల్లో కూడా తమ కులస్తులే ప్రజలకు కావాల్సిన భూ సేవలు, తగాదాలను తీర్చే వారని గుర్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో రాయలసీమ ప్రాంతం లో ఓసీలుగా మిగిలిపోయామని, సీమలో కూడా తమ వారిని బిసిలుగా పరిగణలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రాంతాల వారీగా తమ కులస్తులను కరణ%శీ%, శిష్టకారణం తదితర నామాలతో పిలుస్తారని తెలిపారు. సీఎం జగన్ సానుకూలంగా స్పందించి రాయలసీమలోని వారిని బీసీ జాబితాలో చేర్చేందుకు పునర్ పరిశీలన చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉమా మహేశ్వర రావు కుటుంబ సభ్యులను ఆ ఐక్యవేదిక తిరుపతి ప్రతినిధులు దుశ్శాలువాలతో సత్కరించారు. ఉమామహేశ్వర రావు కుమారులు గ్రూప్ వన్ ద్వారా ఉత్తీర్ణులైన సందర్భంగా ఒకరు ఫైర్ ఆఫీసర్గా, మరొకరు వైద్య ఆరోగ్య శాఖలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా పదవులు పొందారు. ఇరువురు శ్రీకాకుళంలోనే పోస్టింగ్ వచ్చి ఉద్యోగం చేయనున్నారని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వీరిని కూడా సత్కరించడం జరిగింది. ఈ విలేకరుల సమావేశంలో ఆ ఐక్యవేదిక నాయకులు అవిలాల శ్రీధర్, కరణం నిరంజన్ బాబు, కరణం ఏడుకొండలు, కరణం గిరీష్ పాల్గొన్నారు.

అసైన్ మెంట్ చట్టంలో సవరణలు వద్దు

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్ర ప్రభుత్వం అసైన్మెంట్ చట్టంలో సవరణలు తీసుకురావడానికి తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కన్వీనర్ పోలయ్య అన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ అసైన్మెంట్ చట్టాన్ని సవరించేందుకు చర్యలు తీసుకుందన్నారు. ఈ సవరణలతో నిర్ణీత కాలం ప్రభుత్వం నుండి అసైన్మెంట్ పట్టాలు పొందిన వారు అమ్ముకునే హక్కు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సవరణతో నిరక్షరాలసులైన పేద, బడుగు బలహీన వర్గాలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలోని అనేక వర్గాల ప్రజా సంఘాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. అసైన్మెంట్ చట్టం సవరణతో బడా బాబుల చేతుల్లో ఉన్న పేదల అసైన్మెంట్ భూములు అన్యాక్రాంతమవుతాయన్నారు. అసైన్మెంట్ చట్టం సవరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సీపీఐఎంఎల్ నాయకులు పాల్గొన్నారు.

సబ్‌ఎడిటర్ కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు సబ్‌ఎడిటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు

సంప్రదించవలసిన చిరునామా

ఎడిషన్ మేనేజర్

విశాలాంధ్ర దినపత్రిక

9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.

సెల్: 94909 52129

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

పేడ దిబ్బలకు నిలయంగా మారిన అంగన్వాడీ కేంద్రం
సంవత్సరాలుగా నెలకొన్న సమస్యకు పరిష్కారం కరువైన వైనం

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: మండలంలోని మిట్టకు రపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం కలదు. గత కొన్ని సంవత్సరాలుగాపేడ దిబ్బలతోచిన్నారులకు సమస్య ఎదుర్కొంటు న్నారు.అభం శుభం తెలియని చిన్నారులకు జరగరానిది జరిగితే బాధ్యత సంబంధిత బైరెడ్డిపల్లి రెవెన్యూ యంత్రాగం వహించాల్సి ఉంటుందని బాధిత తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రం చుట్టూ పేడ దిబ్బలు వేసి, చిన్నారులపై ప్రతాపం చూపడం ఎంత వరకు సమంజసం, పేడ దిబ్బల్లో ఉండే పురుగులు లోపలకి చొరబడి చిన్నారులు భయభ్రాంతులకు గురౌతున్నారు. చిన్నారులు భయపడి, ఆరోగ్యం దెబ్బతింటున్నదని చిన్నారులు తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రానికి పంపడం లేదు. చుట్టూ పేడ దిబ్బలు ఉండటం వల్ల చాలా ఇబ్బందిగా ఉన్నదని గతంలో మండల ఉన్నత అధికారులకు చెప్పడం హడావిడిగా సంఘటన స్థలం చేరుకొని సమస్యను అధిగా మిస్తామని భరోసా ఇవ్వడం .రెండు రోజుల తరువాత గాలికి వదిలేశారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విశాలాంధ్ర వార్తకు స్పదించిన విద్యుత్ ఏఇ

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ఇండియన్ బ్యాంక్ ఆవరణంలో ఉన్నటువంటి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చేతి కందే ఎత్తులో ఉండటంతో పాడి అవును మేతకు తీసుకెళ్లడం జరిగింది. పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్‌ను పాడి ఆవు తాకి సంఘటన స్థలంలో మృతి చెందిన వార్తను విశాలాంధ్రలో దినపత్రికలో గురువారం ప్రచురించారు. వార్తకు స్పందించిన స్థానిక ఏ ఇ హేమచంద్ర, పీర్, రమేష్, సిబ్బంది సంఘటన స్థలంలో సమస్యను పరిష్కరించారు.

పలమనేరులో టిడిపి నేతల వినూత్న నిరసన

విశాలాంధ్ర-పలమనేరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ గురువారం పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు తల్లకిందుల నిలబడి వినూత్న నిరసన చేపట్టారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శివకుమారి, పట్టణ మహిళా అధ్యక్షురాలు ప్రమీలలు ప్రసంగించారు... చంద్రబాబు ఎటువంటి తప్పు చేయలేదని జగన్ రెడ్డి తల్ల కిందుల తపస్సు చేసినా బాబు తప్పును నిరూపించలేరన్నారు. తమ నేత కడిగిన ముత్యంలా బయటకొస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రగ్రహణం వీడి చంద్రబాబు బయటకు వచ్చి చంద్రకాంతి తప్పక వికసిస్తుందని ఆయనపై కుయుక్తులు పన్నిన ప్రతి ఒక్కరికి తగిన శాస్తి జరగడం ఖాయమన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఆర్బిసి కుట్టీ, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, మదన్,వెంకటరమణ, సుధాకర్, శ్రీనివాసులు, సురేష్,మాభాష,విజయ్, మురళీకృష్ణ,వాసు,సుబ్రహ్మణ్యం,హరి మరియు గంగవరం మండల నాయకులు చంద్రశేఖర్, గిరిధర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో రాజ్యాంగాన్ని కాపాడాలంటూ టిడిపి నిరసన

విశాలాంధ్ర - కార్వేటి నగరం : ఓ అంబేద్కర్ మహాశయ ఆంధ్రప్రదేశ్ లో రాజ్యాంగాన్ని కాపాడు అంటూ గుండు కొట్టి వినూత్న నిరసన తెలిపిన నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మేళం రవి యాదవ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద గురువారం వినూత్నంగా గుండు కొట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అరాచక పాలనను త్వరలో ప్రజలు చరమగీతం పాడే రోజు దగ్గరలో ఉందన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులుస్వామి దాస్, చంగల్ రా య యాదవ్ గంధమనేని జయశంకర్ నాయుడు, లోకనాథ్ రెడ్డి, రుద్రయ్య నాయుడు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి మనోహర్ నాయుడు, జీడి నెల్లూరు జనసేన అధ్యక్షులు డాక్టర్ పొన్న యుగంధర్, రాష్ట్ర శాలివాహన సాధికార సమితి సభ్యులు దామోదరం, జిల్లా సాధికార యాదవ సంఘం అధ్యక్షులుశ్రీధర్ యాదవ్, జిల్లా కార్యదర్శి కృష్ణ నాయుడు, మండల బిసి సెల్ అధ్యక్షులు జ్యోతి యాదవ్, మాజీ మండల అధ్యక్షులు మోహన మురళి, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి చందాని, మాజీ మండల ప్రధాన కార్యదర్శి హేమంత్ రెడ్డి,, సిద్ది శెట్టి అరుణ్ నాదన్, తదితరులు పాల్గొన్నారు.

మరుగు నీటి కాలువ పనులు ఏర్పాటుకు చర్యలు

విశాలాంధ్ర - రామకుప్పం: మండల పరిధిలోని బందార్ల పల్లి పంచాయతీ కి చెందిన నెర్నెల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభానికి గురువారం జెడ్పీటీసీ నితిన్ ఎంపీపీ సుబ్రహ్మణ్యం పంచాయితీ సర్పంచ్ రాజగోపాల్ లు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి మీ ఎమ్మెల్సీ కార్యక్రమంలో నెర్నెల్లి ప్రజలు చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ కు మరుగు నీటి కాలువలు లేకపోవడంతో దోమల బెడద ఎక్కువగా ఉన్నందున చిన్న పిల్లలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యలను పరిష్కరించాలని అర్జీ సమర్పించారు. స్పందించిన ఆయన వీధి వీధి కి మరుగు నీటి కాలువలు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో అండర్ డ్రైనేజికి పైపులైన్లు ఏర్పాటు చేసి పనులను ప్రారంభించడానికి చర్యలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, వైసిపి నాయకులు ఆరేళ్ల జయప్ప , కేశవ రెడ్డి, పంద్యాలమడుగు బాబురెడ్డి, పంచాయతీ కార్యదర్శి మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన పట్టణ వైసిపి అధ్యక్షుడు

విశాలాంధ్ర - పుంగనూరు:- వైసిపి యువ నాయకులు గంగారపు జయరాంను పుంగనూరు పట్టణ వైసీపీ అధ్యక్షుడుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర పార్టీ ఆదేశాలు జారీ చేయడం జరిగింది అందులో భాగంగా పట్టణ పార్టీ అధ్యక్షులు గంగారపు జయరాం గురువారం రోజున రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలోని ఆయన నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీ నాయకులను కార్యకర్తలు పట్టణ పరిధిలో సమన్వయం చేసుకొని 2024 లో పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు నూతన అధ్యక్షుడు గంగారపు జయరాం మాట్లాడుతూ పార్టీ నాకు ఇచ్చిన అవకాశాన్ని వమ్ము చేయకుండా పార్టీ అనుబంధ విభాగాలను కలుపుకొని పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు అదే రీతిలో యువతను పార్టీకి ఆకర్షితులను చేసి వారిద్వారా పార్టీ గెలుపు కొరకు పని చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండవీటి నటరాజ కిషోర్ ఖాన్ జై కుమార్ యాదవ్ పార్టీ నాయకులు కిషోర్ రాజేష్ రాజుహేమంత్ రాజు సూరి కుమార్ నజీర్ భాష పాల్గొన్నారు.

ప్రజలందరూ జగనన్నని మరలా ఆదరించాలి తుడా చైర్మన్

విశాలాంధ్ర - పాకాల : ప్రజారంజక పాలన అందిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డిని ప్రజలందరూ మరలా ఆదరించాలని తుడా చైర్మన్ రెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. గురువారం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాకాల మండలంలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో గడపగడపకు మహా పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆనంద గిరిపై వెలసి ఉన్న వల్లీ సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్రను చేపట్టారు. వేమయ్య గారి ఇండ్లు, మల్లెల చెరువుపల్లి, మల్లెల చెరువుపల్లి హరిజనవాడ , పచ్చిపాల ఇండ్లు , గుమ్మడి వారి ఇండ్లు ,నగరి ఇండ్లు, నల్లగుట్ట ఇండ్లు , ఉట్ల వారి పల్లెల గ్రామాలలో పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో 5.38 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహించామని ఆసరా, అమ్మఒడి ,ఈ బీసీ నేస్తం, రైతు భరోసా, వైయస్సార్ చేయూత తదితర సంక్షేమ పథకాల ద్వారా 10.25 కోట్లు నిధులను అందజేసినట్లు ప్రజలకు వివరించారు. తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజాసేవకు అంకితం అవుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి వైసిపికి ఓటేయండి:మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి రాష్ట్ర విద్యుత్ భూగర్భ గనులు అటవీ శాఖ మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండలానికి గురువారం రోజున ఒకరోజు పర్యటనలో భాగంగా విచ్చేయడం జరిగింది ఆయనకు మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి జడ్పిటిసి జ్ఞాన ప్రసన్నచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మండల అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందస్తుగా సింగరగుంటలోని నూతన రైతు భరోసా కేంద్రాన్ని జగనన్న విలేజ్ క్లినిక్ ను ప్రారంభించారు. అక్కడ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. ఈ రైతు భరోసా కేంద్రాల నుండి రైతులు కావలసిన ఎరువులు మందులు విత్తనాలు అన్ని అందుబాటులో ఉండడం జరుగుతుందని అదేవిధంగా రైతు భరోసా కేంద్రంలో ఒక యాప్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యాప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని వ్యవసాయతర కార్యక్రమాలన్నీ తెలుసుకొని కావాల్సిన వాటికి నమోదు చేసుకోవచ్చన్నారు. అంతేగాక ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం లాగా భావించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2000 మందికి ఒక విలేజ్ క్లినిక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ గ్రామాన తాగునీరు అందించే లక్ష్యంగా ప్రతి గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పాటుచేసి కడప జిల్లా గండికోట రిజర్వాయర్ నుండి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చొరవతో 2800 కోట్లతో పైప్ లైన్ ద్వారా నీరును తరలించి ప్రతి ఓవర్ హెడ్ ట్యాంకు నింపి ప్రజలకు ప్రతిరోజు నీరిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చినప్పటి నుండి గ్రామ గ్రామాన అడుగడుగునా అభివృద్ధి

సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం పుంగనూరు మండలంలో దాదాపు 30 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఏది కావాలన్నా అడిగిన ఆడకపోయినా అన్ని కార్యక్రమాలను చేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మనకు సహకరించడం జరిగిందన్నారు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రజలంతా ఆయనకు రుణపడాల్సిన అవసరం ఉన్నదన్నారు. అందుకనే రాబోయే 2024 ఎన్నికల్లో వైయస్సార్ పార్టీని గెలిపించి అభివృద్ధిని అడ్డుకుంటున్న తెలుగుదేశం పార్టీకి బుద్ధి చెప్పాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప జిల్లా పరిషత్ చైర్మన్ వాసు జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డి టీటీడీ సభ్యులు అశోక్ కుమార్ నియోజకవర్గ పరిశీలకులు జింక చలపతి పి కే యం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి చెంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి మాజీ చైర్మన్ నాగరాజు రెడ్డి మాజీ మండల సభ్యులు ఖాదర్బాషావైసిపి యువ నాయకులు రాజశేఖరరెడ్డి సర్పంచ్ అంజప్పతదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలకు గ్రహణం
- సుమారు ఏడాదిగా ఆగిన పనులు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: గ్రామ పంచాయితీ ల్లో ప్రభుత్వ భవననిర్మాణాలు వేగవంతం గా పూర్తి చేయాలని జిల్లా ఉన్నతాధికారులు పదే పదే ఆదేశాలు ఇస్తున్నా క్షేత్ర స్థాయిలో నెలల తరబడి పనులు చేపట్టక అర్ధాంతరంగా నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి.ఈ క్రమంలో మండలంలోని పచ్చికాపల్లం గ్రామ సచివాలయం నిర్మాణం కోసం 25 లక్షల రూపాయిలు మంజూరైంది. పూర్తి స్థాయిలో పనులు జరగక ఆగిపోయాయి. అలాగే పక్కనే నిర్మాణం చేపట్టిన రైతు భరోసా కేంద్రం సుమారు 21 లక్షలు నిధులు మంజూరయ్యాయి. పనులు కూడా సగానికి చేపట్టి తర్వాత వదిలేశారు.అయితే మండలం లో మేజర్ పంచాయతీ ల్లో ఒకటైన పచ్చికాపల్లం లో పూర్తిస్థాయిలో భవనవసతులు కొరవడడం వల్ల ప్రభుత్వ సిబ్బంది,ప్రజానీకం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆగిపో యిన భవన నిర్మాణ పనులు ప్రారంభించడానికి సంభందిత అధికారులు చొరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇదే విషయమై పంచాయతీ రాజ్ ఏఈ మురళి వివరణ కోరగా పచ్చికాపల్లం లోని గ్రామ సచివాలయం,రైతు భరోసా కేంద్రం భవన నిర్మాణాలు కొద్ది కాలంగా పనులు ఆగిపోయిన మాట వాస్తవమే అన్నారు.అయితే వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తాం అన్నారు.త్వరలో పనులు పూర్తి చేసి వాడుకలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేడు ఐదవ విడత వైఎస్ఆర్ వాహన మిత్ర కార్యక్రమం
కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి కార్యక్రమం

విశాలాంధ్ర -చిత్తూరు : వైఎస్ఆర్ వాహన మిత్ర పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వరుసగా ఐదవ ఏడాది అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించ నున్నగా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి కార్యక్రమం జరుగునని, సొంత వాహనం కలిగిన ఆటో, టాక్సీ, మ్యాక్సీ, క్యాబ్ డ్రైవర్‌లకు ఇన్సూరెన్స్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్,మరమ్మతులుఇతరఅవసరాల నిమిత్తంప్రభుత్వం వాహనమిత్ర పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఏటా రూ.10 వేలు ఆర్థిక సహాయం ను ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అర్హులందరికీ పథకం అమలయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. 2023-24 సంవత్సరం కు సంబంధించి జిల్లాలో 6,482 మంది అర్హులకు రూ.6,48,20,000 లను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ జిల్లా స్థాయి కార్యక్రమం నకు డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్.కే. రోజా, ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు,ఎంఎల్ ఎలు పాల్గొన నున్నారని తెలిపారు.

పోశం వారి పల్లెలో గణేష్ నిమజ్జనం వేడుకలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం పోశం వారి పల్లెలో గురువారం గణేష్ నిమజ్జనాన్ని యువత ఆనందోత్సాహలతో నిర్వహిం చారు. వినాయక చవితి పండుగను గ్రామంలో తొమ్మిది రోజులు పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో వినాయకుని ఊరేగించి గ్రామస్తులు మొక్కులతో నిమజ్జనం జరిపారు. గ్రామస్తులు వినాయక విగ్రహాలను ఇళ్లల్లో భక్తిశ్రద్ధలతో పూజలు చేసి నిమజ్జనం చేశారు. వినాయక నిమజ్జనంలో గ్రామస్తులు వేణుగోపాల్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ,విజయసింహారెడ్డి, యశ్వంత్ రెడ్డి, రవీంద్రారెడ్డి, చైతన్య, శ్రీనాథ్ రెడ్డి , హేమంత్ రెడ్డి, నిఖిత రెడ్డి, జ్యోత్స్న రెడ్డి, వంశిక రెడ్డి, జ్యోతిశ్వర్ రెడ్డి జస్వంత్ రెడ్డి నవీన్ రెడ్డి తదితరులు ఊరేగింపు, వినాయక నిమర్జనం లో పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి పర్యటనను విజయ వంతం చేయండి

విశాలాంధ్ర - సోమల : సోమల మండలంలో శుక్రవారం రాష్ట్ర మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పలు అభివృద్ధి మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు అని ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్య కర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి పర్యటన ను విజయవంతం చేయాలని అయన కోరారు.

వైసిపి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జిని
పరామర్శించిన మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర- పుంగనూరు: చిత్తూరు జిల్లా వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జ్ నవీన్ కుమార్ రాజు తండ్రి శంకర్ రాజు గత కొద్ది రోజులు ముందట అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది అందులో భాగంగా గురువారం రోజున రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నవీన్ కుమార్ రాజు నివాసానికి వెళ్లి వారి తండ్రి చిత్రపటమునకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులు పరామర్శించడం జరిగింది పార్టీ ఎల్లవేళలా నీకు అండగాఉంటుందని ఎలాంటిఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు.

మైనర్ బాలిక మృతిపై రాజకీయం తగదు
బాలిక మృతిపై మహిళా కమిషన్ ఆరా

విశాలాంధ్ర- వెదురుకుప్పం: మైనర్ బాలిక మృతి పై రాజకీయాలు చేయడం మంచిది కాదని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు గజ్జల లక్ష్మి హితవు పలికారు.పెనుమూరు మండలం లోని వేణుగోపాలపురానికి చెందిన భవ్యశ్రీ(17) అనుమానాస్పద మృతిపై ఆమె గురువారం ఆరాతీశారు. ఘటన వెలుగుచూసిన రోజే బాధితురాలి తల్లిదండ్రులతో, చిత్తూరు ఎస్పీ రిశాంత్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడిన గజ్జల లక్ష్మీ తాజాగా మరోమారు స్పందించారు. పెనుమూరు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఎస్ఐతో మాట్లాడి భవ్యశ్రీ మృతిపై వినిపిస్తున్న వదంతులపై నిజనిజాల్ని త్వరగా తేల్చాలని కోరారు. దోషులు ఎంతటి వారైనా వారికి కఠినంగా శిక్షలు పడేలా దర్యాప్తు కొనసాగించాలని గజ్జల లక్ష్మీ కోరారు. అనంతరం భవ్యశ్రీ నివాసానికి వెళ్లి ఆమె తల్లిదండ్రులను కలిసి ధైర్యం చెప్పారు. భవ్యశ్రీ కుటుంబ సభ్యుల దీనస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వసాయం అందేలా చూస్తామని మహిళా కమిషన్ తరఫున గజ్జల లక్ష్మి భరోసానిచ్చారు. మహిళా కమిషన్‌తో పాటు,ప్రభుత్వం, న్యాయవ్యవస్థలు మహిళల పక్షాన నిరంతరం పనిచేస్తున్నాయన్నారు.

అధికార నంది వాహనంపై ఊరేగిన వినాయకుడు

విశాలాంధ్ర - ఐరాల : కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల 18 సోమవారం నుంచి జరుగుతున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా గురువారం అధికార నందివాహనముపై శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారు కాణిపాకం గ్రామ పురవీధులు గుండా ఊరేగుతూ భక్తులను అలరించారు.బుధ వారంతో నవదిన బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ధ్వజారోహణము తో ముగిశాయి.తిరిగి గురువారం నుంచి ప్రత్యేక ఉత్సవాలు ఆరంభ మయ్యాయి. ఈ సంధర్భంగా ఆలయ వరుస ఉత్సవ ఉభయదార్లు గా కాణిపాకం గ్రామానికి చెందిన వళ్ళువర్ వంశీ స్థులు ఉభయధాలుగా వ్యవహరించారు. ఈమేరకు ఆలయ ఉభయదార్లు పగలు స్వామివారి మూలవీరాట్ కు వివిధ రకాల పరిమళ సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు. అధికార నంది వాహనంపై శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను ఉంచి కాణిపాకం పురవీధులు గుండా మంగళ వాయిద్యాలు, నడుమా భణచాంచా లు పేలుస్తూ ఘనంగా ఊరేగుతూ భక్తులను అలరించారు. ఈకార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో వెంకటేశు ,ఏ ఈవోలు విద్యాసాగర్ రెడ్డి,రవీంద్రబాబు, హేమమాలిని,ఎస్వీ క్రిష్టా రెడ్డి, హరి మాధవరెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు యన్.సోమశేఖర్,ఈఈ వెంకట నారాయణ, ఆలయ సూపర్ డెంట్లు కోదండపాణి, శ్రీధర్ బాబు,రంగస్వామి,టెంపుల్ ఇన్ స్పెక్టర్ లు పి.బాబు,పి.సురేష్ బాబు లతో పాటు ఆలయ సిబ్బంది, ఆలయ ఉభయదార్లు,వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగు కు వెన్నుపోటు జీపిఎస్ బిల్లు : ఎస్టీయూ



విశాలాంధ్ర- చిత్తూరు: ప్రభుత్వ ఉద్యోగులను,మోసం చేయడానికి, అన్యాయానికి జీపీఎస్ బిల్లు నిదర్శనమని , రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ పేర్కొన్నారు ప్రభుత్వం అసెంబ్లీలో జిపిఎస్ బిల్లును ఆమోదింపజేసిన నేపథ్యంలో ,ఎస్టియు ఆధ్వర్యంలో చిత్తూరులోని గాంధీ విగ్రహం ఎదుట గురువారం సాయంత్రం కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిపిఎస్ బిల్లు ప్రతులను ఎస్టియు నాయకులు దగ్ధం చేశారు ఈ సందర్భంగా గంటా మోహన్ మాట్లాడుతూ తామేమీ కొత్త కోర్కెలు,గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని. ఎన్నికలకు ముందు సి ఎం ఇచ్చిన స్పష్టమైన హామీని గుర్తు చేస్తున్నామని తెలిపారు. పెన్షన్ అనేది బిక్ష కాదని ఉద్యోగుల హక్కు అని సుప్రీంకోర్టు అభిప్రాయపడుతున్నప్పటికీ తద్విరుద్ధంగా జిపిఎస్ బిల్లును తీసుకురావడం అన్యాయమని విమర్శించారు.ఏ ఒక్క ఉద్యోగికి ఈ బిల్లు ఆమోదయోగ్యం కాదని తెలిపారు. జిపిఎస్ సమర్థిస్తున్న కొన్ని భజన సంఘాల నాయకులు వారు పనిచేస్తున్న కార్యాలయాల్లో,ప్రాంతాల్లో సిపిఎస్ ఉద్యోగులను సమావేశపరచి జిపిఎస్ కు మద్దతుగా తీర్మానం చేసే ధైర్యం ఉందా అని సవాల్ విసిరారు ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు దేవరాజులు రెడ్డి మాట్లాడుతూ జిపిఎస్ అనేది గ్యారెంటీ లేని గజిబిజి పెన్షన్ పథకమని విమర్శించారు. ఈ బిల్లు ఆమోదించడమంటే ప్రభుత్వం, ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించడమేనని అన్నారు . ఎస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిపిఎస్ బిల్లు విషయంలో ప్రభుత్వ వైఖరి పట్ల సిపిఎస్ ఉద్యోగులతో పాటు అందరూ ఉద్యోగులు కూడా తీవ్ర ఆవేదన చెందుతున్నారని తెలిపారు .పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేంతవరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు కార్యక్రమంలో ఎస్టియు జిల్లా నాయకులు చంద్రన్, పరంధామనాయుడు, కమాలాపతి,కిషోర్ కుమార్ రెడ్డి ,సురేష్, కార్తీక్ ,విజయ్, సుధాకర్ రెడ్డి, మధుబాబు, నరహరి, ఓబుల్ రెడ్డి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా భద్రకాళమ్మ వార్షికోత్సవాలు



విశాలాంధ్ర -గుడిపాల : మండలంలోని నరారిపేట చెక్ పోస్ట్ వద్ద ఉన్న భద్రకాళి అమ్మ వారి గుడిలో వార్షికోత్సవాలు నిర్వహించారు పూజా కార్యక్రమంలో సంబంధించి వసంతా పురం సర్పంచ్ ఎస్ఎస్ రజనీకాంత్ నిర్వహించారు, అలాగే దేవపత్ని రమేష్ నాయుడు దంపతులు మరియు దేవపత్ని అనిల్ ఆధ్వర్యంలో వార్షికోత్సవాల సందర్భంగా వెయ్యి మందికి అన్నదానం చేశారు.

తూగుండ్రంలో ఘనంగా చవితి వేడుకలు

విశాలాంధ్ర- గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం గ్రామంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం తూగుండ్రంలో కల్యాణ మండపం వద్ద గ్రామస్థులు, యువకులు ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి అర్చకులు శివకుమార్ వేదమంత్రాలు నడుమ ప్రత్యేక పూజలు చేశారు. వినాయకుడి విగ్రహాన్ని గ్రామ నడిబొడ్డున చలువ పందిళ్ళ క్రింద అందంగా అలంకరించిన విద్యుత్ దీపాల మధ్య కొలువు తీర్చి ప్రసాదాలను పంచిపెట్టారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు విశేషంగా పాల్గొని వినాయకుని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

నేడు విజయపురంలో ప్రత్యేక స్పందన కార్యక్రమం

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజా సమస్యల పరిష్కారానికి మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమ నిర్వహణలో భాగంగా శుక్రవారం విజయ పురం మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఉ.10.30 గం.ల నుండి మ.1 గం. వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల, గ్రామస్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత మండలంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్య క్రమం లో భాగ స్వాములు కావాలని తెలిపారు.

నేడే మంత్రి మండల పర్యటన

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం నందు నూతనంగా నిర్మించబడిన వాటర్ ప్లాంట్లు మరియు షాధి మహల్ భూమిపూజ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం నాడు జరుగు మంత్రి రాష్ట్ర విద్యుత్ ఇంధన అటవీశాఖ పర్యావరణ సైన్స్ అండ్ టెక్నాలజీ భూగర్భ గనులశాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన ను విజయవంతం చేయాలి అని మండల వైకాపా అధ్యక్షుడు గంగాధర్ రాయల్ తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 8-00 గంటల నుండి సాయంత్రం 5.45 గంటలు వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపిపి, జెడ్పిటిసిలు, సింగిల్ విండో చైర్మన్ లు మార్కెట్ కమిటీ అధ్యక్షులు, వాటర్ షెడ్ చైర్మన్‌లు, జెసిస్, కన్వీనర్ లు సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, కోఆప్షన్ మెంబెర్లు, వివిధనామినేటెడ్ పదవుల్లో ఉన్న చైర్మన్లు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు పెద్దిరెడ్డి కుటుంబ అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

ఆన్‌లైన్ వర్క్‌షాప్‌కు విశేష స్పందన

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణితం మరియు కంప్యూటర్ సైన్స్ విభాగం చెన్నైలోని పాంటెక్ ఇ-లెర్నింగ్‌తో కలిసి "ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై ఆన్‌లైన్ వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ వర్క్‌షాప్‌లో దాదాపు 1000 మంది విద్యార్థులు, భారతదేశంలోని వివిధ కళాశాలల నుండి అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌కు డాక్టర్.ఎస్.విజయులు రెడ్డి కో-ఆర్డినేటర్‌గా, డాక్టర్. ధనంజయరెడ్డి కన్వీనర్‌గా వ్యవహరించారు.

మంత్రి పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి శుక్రవారం జరుగు పర్యటనకు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను చేసారు. పర్యటన ప్రదేశములను పుంగనూరు రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి మరియు సోమల ఎస్ఐ . నరసింహులు సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తిరువన్నామలైలో తెలుగు తమ్ముళ్ల పూజలు

విశాలాంధ్ర- పలమనేరు:పలమనేరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు పౌర్ణమి పురస్కరించుకొని తమిళనాడు రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మైన తిరువన్నామలై లోని అరుణాచల గిరి ప్రదక్షణకు ప్రత్యేక వాహనాలలో గురువారం తరలి వెళ్లారు. సుమారు 15 వాహనాలలో వందమందికి పైగా నాయకులు కార్యకర్తలు ఇక్కడి నుంచి తరలి వెళ్లారు. చంద్రబాబు గారి అక్రమ అరెస్టు మరియు అమరనాథ రెడ్డి గారిపై పెట్టిన అక్రమ కేసుల నుంచి వెంటనే బయటకు రావాలని ఆకాంక్షిస్తూ వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పెద్దపంజాణి , బైరెడ్డిపల్లి వీకోట, గంగవరం, పలమనేరు మండలం మరియు పట్టణ నాయకులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు

విద్యుత్ బకాయిలు వెంటనే చెల్లించండి :రూరల్ ఈఈ

విశాలాంధ్ర - పాకాల : విద్యుత్ వినియోగదారులు బకాయిలను వెంటనే చెల్లించాలని తిరుపతి రూరల్ ఇ ఇ వాసురెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో వాసురెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ వ్యవసాయ, వాణిజ్య,పరిశ్రమ తదితర విద్యుత్ బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. వినియోగదారులకు విస్తృతంగా సేవలు అందిస్తూ నిరంతరాయంగా విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఎక్కడైనా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి సేవలో జాప్యం చేస్తే వెంటనే ఏడిఇ, ఏఇల దృష్టికి తీసుకురావాలని లేదా కాల్ సెంటర్ కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇ ఇ నరేంద్ర ఏఇ లు ప్రశాంత్ నాయక్, జనార్దన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పెంచలయ్య మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర- వెదురుకుప్పం : మండలంలోని దేవరగుడిపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ యువనేత పెంచలయ్య మృతి పార్టీకి తీరని లోటు అని గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి నేత నూక తోటి రాజేష్ అన్నారు.గురువారం పెంచలయ్య ఆకస్మికంగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న రాజేష్ ఆ గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబీకులను ఓదార్చి ధైర్యం చేకూర్చారు. రాజేష్ వెంట సర్పంచ్ ఆశీర్వాదం,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

జిల్లాకు చేరుకున్న చేరుకున్న పోలింగ్ పరికరాలు: పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి : రేణిగుంట వద్ద గల వేర్ హౌసింగ్ కార్పోరేషన్ కాంపౌండ్ లో గల ఈవిఎం గోడౌన్ ను మరియు గోడౌన్ కు చేరుకున్న బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లను గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కె వెంకటరమణా రెడ్డి గారు ఎస్డిసి శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఆర్డీఓ రామారావు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మీడియాకు వివరిస్తూ కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లాకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఓటరు నమోదు అధికారి ఆదేశాల మేరకు బెంగుళూరు బెల్ కంపెనీ నుండి నేడు 6780 బ్యాలెట్ యూనిట్లు, 4270 కంట్రోల్ యూనిట్లు సెంట్రల్ వేర్ హౌసింగ్ గిడ్డంగికి చేరుకున్నాయని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్‌ను తెరిచి, వాటిని గోడౌన్‌లో భద్ర పరచడం జరిగిందనీ అన్నారు. తొందరలో బెల్ కంపెనీ ప్రతినిధులు వచ్చి స్కాన్ చేసి వివరాలు అప్లోడ్ చేస్తారని, వచ్చే నెల ఎన్నికల కమిషన్ తెలిపే తేదీ మేరకు గోడౌన్ లోని ఈ వి ఎం ల పనితీరును మొదటి దఫా చెకింగ్ చేపట్టడం జరుగుతుందని, సక్రమంగా పని చేసే వాటిని ఉంచుకుని, సరిగా లేని వాటిని కంపెనీకి వెనక్కు పంపుతామన్నారు. ఎన్నికల కమిషన్ భద్రతా ప్రమాణాల మేరకు 24/7 పోలీస్ భద్రత, సి సి కెమెరాల పర్యవేక్షణ , విజిటింగ్ రిజిస్టర్ వంటి తదితరాలు ఏర్పాటు చేసామని అన్నారు. అనంతరం గిడ్డంగి ప్రాంగణంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసిపి ప్రతినిధి ప్రభాకర్, సిడబ్ల్యూసి మేనేజర్ రమేష్ బాబు, ఎన్నికల తహసిల్దార్ సురేష్, రేణిగుంట ఉప తహసిల్దార్ ప్రేమ్, రెవెన్యూ సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

2023 నవోదయ ఫలితాల్లో 49 సీట్లతో విశ్వం విద్యార్థుల విజయభేరీ

2వ జాబితా ఫలితాల్లో 7 మంది విశ్వం విద్యార్థుల ఎంపిక

గత 33 సంవత్సరాలుగా నవోదయలో 1000కు పైగా సీట్లు సాధించిన ఏకైక సంస్థ విశ్వం

విశాలాంధ్ర - తిరుపతి : జాతీయ స్థాయిలో 2023-2024 విద్యా సంవత్సరానికి జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ పరీక్ష ఫలితాల్లో తిరుపతి విశ్వం విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యధిక సీట్లు సాదించారు.మొదటి జాబితా ఫలితాల్లో 42 మంది 2వ జాబితా ఫలితాల్లో 7 మంది విద్యార్థులు ఎంపిక అయారు.ఈ రోజు విడుదలయిన 2వ జాబిత ఫలితాల్లో ఎస్.తనీష్, కే.నీలేష్ రోషన్,ఎడ్డల జాన్సీ,ఓంకార్, ఈ.జనిత్ తదితరులతో పాటు మొదటి జాబితా ఫలితాల్లో కే.హర్షిత్,బీ.చందు ప్రజ్వల్,జీ.కార్తీకద్యుతి, బీ.హే మంత్ కుమార్,పీ.జ్ఞానసేంద్ర రెడ్డి,ఎం.తీర్థ, టి.పీ.రాజ్ ప్రియన్,జే.శసంక్,ప్రణీత్,ఏ.నిఖిల్ మనీష్ తదితరులతో పాటు 49 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వ నాథ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్య సంస్థల అధినేత డా.యన్. విశ్వ నాథ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ యన్. విశ్వ చందన్ రెడ్డి,కరస్పాండెంట్ యన్. తులసీ విశ్వనాథ్‌లు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా జాతియ స్థాయిలొ జరిగే సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు మరియు ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాదిస్తునట్ల తెలియచేశారు.

డాక్టర్ స్వామినాథన్ మృతి భారత రైతాంగానికి తీవ్ర నష్టం

విశాలాంధ్ర - తిరుపతి : ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, రైతు బాంధవుడు, హరిత విప్లవానికి దోహదపడినటు వంటి మహానేత, రామన్ మెగసెసే అవార్డు గ్రహీత అయిన డాక్టర్ యంఎస్ స్వామినాథన్ మృతి భారత రైతాంగానికి తీవ్ర లోటని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. జనార్దన్ పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేసి వ్యవసాయ పెట్టుబడి పై 50 శాతం అదనంగా కలిపి గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు పైబడిన రైతులందరికి 10,000 నెల వారీ పింఛన్ అందజేయాలని కోరారు. 2004లో కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ నాయకత్వంలో నియమించిన కమిషన్ నివేదికలో పలు రైతాంగం సంక్షేమ పథకాలు, చర్యలు వున్నాయని ఇప్పటికైనా వాటిని అమలు చేయకపోతే భవిష్యత్తులో రైతు వ్యతిరేక ప్రభుత్వాలుగా మిగిలిపోతాయని హెచ్చరించారు.

భవ్యశ్రీ మృతిపై సమగ్ర విచారణ జరపండి
-వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాలపురంకు చెందిన మునిక్రిష్ణ, పద్మావతి దంపతుల కుమార్తె భవ్యశ్రీ మృతిపై సమగ్ర విచారణ జరపాలని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. భవ్యశ్రీ ఇంటర్మీడియట్ మొదటి ఏడాది చదువుతూ ఉండేదని కళాశాలకు వెళ్లే సమయంలో నలుగురు యువకులు ఆమె వెంట పడి తరచూ వేధించే వారన్నారు. ఇటీవల కాలంలో ఆ యువకుల వేధింపులు ఎక్కువ కావడం ఈ నెల 17వ తేదీ ఇంటి నుంచి వెళ్లిన భవ్యశ్రీ 20వ తేదీ గ్రామ సమీపంలోని బావిలో శవమై కనిపించిందన్నారు. భవ్యశ్రీ మరణంపై తమకు అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. భవ్యశ్రీ మరణం వెనుక ఆమెను వేధించిన యువకుల హస్తం ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. భవ్యశ్రీ ఇంటి నుంచి వెళ్లిన మరుదినమే ఆమె తల్లిదండ్రులు పెనుమూరు పోలీసులకు ఫిర్యాదు చేశారని ఆయన గుర్తు చేశారు. పోలీసులు సకాలంలో స్పందించి ఉంటే ఈ ఘోరం జరిగి ఉండేది కాదని వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి అభిప్రాయపడ్డారు. భవ్యశ్రీ మరణానికి కారకులు ఎంతటి వారైనా చట్టపరంగా శిక్షించాలని ఆయన డిమాండు చేశారు.భవ్యశ్రీ మరణంపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. భవ్యశ్రీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సిద్ధార్థలో బిటెక్ విద్యార్థులకు అవగాహనా సదస్సు

విశాలాంధ్ర - నారాయణవనం : నారాయణవనం మండల కేంద్రంలోని స్థానిక సిద్ధార్థ బీటెక్ కళాశాలలో 2023- 24 విద్య సంవత్సరం నందు మొదటి సంవత్సరం బిటెక్ చేరిన విద్యార్థులకు ఓజెంటేషన్ ప్రోగ్రామ్కు ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ డాక్టర్ కొత్తూరు అశోక్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.ఏ పి ఎమ్ చెట్లో సిద్ధార్థ కళాశాలను అందరూ ఎంచుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.ఇప్పటినుండే తరగతులకు తప్పనిసరిగా హాజరవుతూ అధ్యాపకుల సూచనలు సలహాలు తీసుకొని పారాశ్రమిక వేత్తలుగా ఎదగాలని కోరారు.విజ్ఞానానికి మించిన ఆస్తి ప్రపంచంలోనే వేరేది లేదని అందుకు నిదర్శనమే డాక్టర్ అబ్దుల్ కలాం. సేవ్ జాబ్ జీవిత చరిత్ర అని పేర్కొన్నారు. విద్యార్థులు ఎక్కువసేపు మొబైల్ ఫోన్లో ఉండకుండా చదువుపై అవగాహన పెంచుకోవాలని పూర్వ విద్యార్థి సాయి తేజ బ్లూటూత్ కంపెనీలో 40 లక్షల ప్యాకేజీ తో స్థిరపడ్డారని. సీనియర్ విద్యార్థిని రోల్ మోడల్ గా తీసుకొని మా బిటెక్ డిగ్రీ తో పాటు ఉపాధి సంపాదించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కొత్తూరు అశోక్ రాజు తో పాటు ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి. జనార్ధన రాజు. రమేష్, గుణ ప్రసాద్. అధ్యపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జనసేన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం మాధవమాల గ్రామంకి చెందిన జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్త తిప్పరాల నవీన్ (21) ఇటీవల గుండెపోటుతో మరణించడంతో అతని కుటుంబానికి గురువారం రూ.50వేలు ఆర్థిక సాయం చేశారు. శ్రీకాళహస్తి నియోజక వర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా మాధవమాలలోని నవీన్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పార్టీ తరపున నాయకులు, జనసైనికుల సహకారంతో ఈ సొమ్ము అందజేశారు. ఏ కష్టమొచ్చినా సొంత కుటుంబ సభ్యులుగా భావించి అండగా ఉంటామని నవీన్ తల్లికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు తోట గణేష్, ఐటీ కో-ఆర్డినేటర్ కావాలి శివకుమార్ ,ప్రధాన కార్యదర్శులు ముదుసు గణేష్, పేట చిరంజీవి , నితీష్ కుమార్, పేట చంద్ర శేఖర్ , నాయకులు వెంకట రమణ యాదవ్, రాజేష్, సురేష్, చైతన్య , తులసీరాం, చందు యాదవ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు చెన్నై జాతీయ రహదారిపై నారాయణవనం రోడ్డు ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. తమిళనాడుకు చెందిన లారీ ,కారును ఢీ కొనడంతో కారు డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. కారు లోని ప్రయాణికులు ఎటువంటి ప్రమాదం జరగలేదు. రోడ్డు దగ్గర స్పీడ్ బ్రేకర్ భారీ గేట్లు ఏర్పాటు చేయడంతో యాక్సిడెంట్ తగ్గించవచ్చని స్థానిక ప్రజలు ప్రయాణికులు గుసగుసలాడుతున్నారు.

చెన్నవారిపాలెం ప్రజల తాగునీటి సమస్యపై స్పందించిన తిరుపతి ఎంపీ

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: ఎంపీ నిధుల మంజూరుకు ఎంపీ హామీ వెంటనే బోరు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం ప్రజాసమస్యల పరిష్కారానికి ఎంపీ గురుమూర్తి చొరవ, తక్షణ స్పందనపై ప్రజల హర్షాతిరేకాలు,తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం చెన్నవారిపాలెంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పై స్థానిక వైసీపీ నాయకులు ప్రజాప్రతినిధులు ఇచ్చిన విన్నపం పై తిరుపతి ఎంపీ గురుమూర్తి తక్షణం స్పందించారు.చెన్నవారిపాలెంలో ప్రజలు కొన్నాళ్లుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, కాంబాకం సర్పంచ్ దీప నరేంద్ర అధ్వర్యంలో స్థానిక వైసీపీ నాయకులు ఎంపీ గురుమూర్తి గారిని కలిసి విన్నవించారుప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా తపిస్తున్న ఎంపీ గురుమూర్తి ఎంపీ నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. వెంటనే బోరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తామని తెలిపారు సాధారణంగా చూస్తాం చేస్తాం అని ఉత్తుత్తి హామీలు ఇవ్వకుండ ,అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తామని చెప్పడమే కాకుండా బోర్ ఏర్పాటు చేయాలని ఆదేశించడంపై ఎంపీ గురుమూర్తి స్పందన.. చొరవ పై ప్రజలు నాయకులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, రవి, మోహనయ్య , హేమయ్య, మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజలకు మహర్దశ : ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధిలో భాగంగా మండల ప్రజలకు మహర్దశ పట్టిందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. తడ శ్రీకాళహస్తి ప్రధాన రహదారి నుండి మండలంలోని పదోమైల్ వద్ద గురువారం రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి అదిమూలం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన నిధులతో కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామీణ రోడ్లు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జంబుగోళం గ్రామీణ రోడ్డు సుమారు 75 లక్షల రూపాయలు వేయంతో నిధిలు తో అభివృద్ధి జరుగుతుంది. ఈ ప్రాంత ప్రజలకు ప్రయాణ కష్టాలు తిరనున్నాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ అరణీ విద్యానాథ్ రెడ్డి,ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, ఆర్ అనంతపురం ఎంపీటీసీ బి.పుట్టయ్య , వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జే గోపాల్ రెడ్డి, జే సి ఎస్ కన్వీనర్ అందెన భాస్కర్ రెడ్డి, సురుటుపల్లి దేవస్థానం బోర్డు మెంబర్ అజయ్ కుమార్ రెడ్డి, కాటురు ఎంపిటిసి రవి,తిరుపతి పార్లమెంటరీ బిసి సేల్ కార్యదర్శి కె ఎం రాజా, కే హరి ప్రసాద్, దేవతా సంజీవయ్య, ప్రసాద పాల్,బాల శేఖర్, కార్యకర్తలు నాయుకులు వరదయ్యపాలెం మండల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయకుని నిమజ్జనం



విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని సి రామాపురం సమీపంలో గల అక్షయ క్షేత్ర సముదాయం వద్ద పీడియం సంస్థల అధినేత పి దామోదరం ఈనెల 18న వినాయక చవితి పురస్కరించుకుని ఏర్పాటుచేసిన వినాయకుని ప్రతిమకు 11 రోజులు అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు తో పాటు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఇందులో భాగంగా 11వ రోజు అయిన శుక్రవారం తిరుపతి రూరల్ చిగురు వాడ సర్పంచ్ ముచ్చేలి ప్రదీప్ రెడ్డి నిమజ్జనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయకుడి ప్రతిమను రాయల్ చెరువు నీటిలో నిమజ్జనం చేశారు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు కార్యక్రమంలో పి సందీప్, కె మోహన్ రెడ్డి, ప్రసాద్ బాబు, చరణ్ రాజ్, ప్రవీణ్,జయ, చక్రి, జ్యోతి కుమార్ పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

కడురు వంతెన దుస్థితిపై అధికారుల మౌనం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వంతెన మరమ్మతులకు స్వచ్ఛందంగా కదిలిన కదురు యువత జనసేన నాయకులు కూడా పాల్గొన్నారు తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలోని అడుగడుగునా గుంతలతో ప్రయాణం నరకప్రాయంగా మారి తరచూ ప్రమాదాలకు కారణమవుతున్న కదురుఏరుపై గల వంతెన మరమ్మతులకు కదురు హరిజనవాడ యువకులు స్పందించారు.ఈ వంతెన మరమ్మతులకు ఆర్అండ్ బీ అధికారులు నిర్లక్ష్యంతో మౌనం దాలచడంతో యువకులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేయి చేయి కలిపారు. గుంతలను పూడ్చివేసి ప్రజలకు కష్టాల నుంచి విముక్తి కల్పించారు.యువకుల సేవా దృక్పథంపై వాహనచోదకులు ప్రజలు అభినందించారు.ఇందులో హేమోదర్, వినయ్, శేఖర్, సాగర్,ప్రవీణ్, జీవన్,తులసి మహేష్ తదితరు యువతలో పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయ సాధనకు యువత ఉద్యమించాలి

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 116 వ జయంతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : యువత భగత సింగ్ ఆలోచన విధానాన్ని అధ్యయనమంచేసి ఆయన ఆశయ సాధనకు ఉద్యమించాలన సిపిఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తిరవి పిలుపునిచ్చారు. గురువారం శ్రీకాళహస్తి పట్టణంలో సిపిఐ కార్యాలయం నందు భగత్ సింగ్ 116 వ జయంతి ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏఐవైఎఫ్ నాయకులు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున్ .గంగయ్య .చందు .మణికంఠ ముని. సాయి నాయకులు పాల్గొన్నారు.

విడుదలయ్యేంత వరకూ ఉద్యమం

విశాలాంధ్ర - గూడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జైలు నుండి విడుదల అయ్యేంతవరకు ఆయనకు అండగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిలుస్తారని గూడూరు పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి తెలిపారు. గూడూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ నెల 13వ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. గురువారం 17వ రోజు రిలే నిరాహార దీక్షలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నినా తెలుగుదేశం పార్టీ శ్రేణులు చంద్రబాబునాయుడుకు అండగా నిలుస్తారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి లీలావతి, తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి శ్రావణి, గుండాల భారతి, సుబ్బమ్మ, ప్రమీల, సుప్రజ, సుధ, శ్యామల పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ప్రాస్పరో విద్యార్థులు

విశాలాంధ్ర - గూడూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన హాకీ పోటీలలో గూడూరు ప్రాస్పరో ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు హాకీ క్రీడలో రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరైనట్లు గురువారం ఆ స్కూల్ ప్రిన్సిపల్ ఆంటోని తెలిపారు. షటిల్ క్రీడలో లక్ష్మీ ప్రియ, అంషద్ ఫర్హీన్ ఎంపికయ్యారని అలాగే హాకీలో హన్సిత, రమేష్ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. తిరుపతిలో రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు త్వరలోనే నిర్వహిస్తారని తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ 30వ జాతీయ మహాసభల మహా ప్రదర్శన

విశాలాంధ్ర-తిరుపతి: బండి చలపతి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. బేగుసురాయ లోని జీడీ కాలేజ్ నుంచి ర్యాలీ ప్రారంభించారు. 30వ మహాసభ సందర్భంగా భారీ బహిరంగ సభను నిర్వహించారు ఈ సందర్భంగా బండి చలపతి మాట్లాడుతూ 30వ జాతీయ మహాసభలకు తిరుపతి జిల్లా నుంచి 10 మంది ప్రతినిధులుగా పాల్గొన్నారు. బహిరంగ సభలో వక్తలు కేంద్రం లో నరేంద్ర మోదీ ప్రభుత్వం విశ్వావిద్యాలయాల్లో మతాన్ని రెచ్చగొడుతు, విద్యార్థుల మధ్య ఐక్యమత్యాన్ని చీలుస్తుందని కేంద్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత యూనివర్సిటీ లో దళిత విద్యార్థుల పైన దేశ వ్యాప్తంగా ఎక్కువైందని, దేశం లో విద్యను పూర్తిగా కార్పొరేట్ కు అనుకూలంగా మార్చేసారని, దీనికి నిదర్శనమే నూతన జాతీయ విద్య విధానం వల్ల దేశం లో సామాన్యులు విద్యకు దూరం అవుతాన్నారని ఇది కేవలం పేద విద్యార్థుల పొట్టకొట్టడానికి ఈ ఎన్ఇపి ని తీసుకొచ్చారన్నారు.నాలుగు రోజుల పాటు జరుగు ఈ మహాసభలో దేశంలో విద్యారంగా పరిరక్షణ కై, విద్య, ఉపాధి అవకాశాలు కోసం ఏవిధంగా పోరాడి శాందించలో చర్చించి తీర్మాణలు చేయాలాని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు నవీన్, ఓంరాజ్, సుందర్ రాజు,సురేష్, చందు, హరి,సుబ్బు, లూయసా పాల్గొన్నారు.

బాబు అక్రమ అరెస్టుపై రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై చంద్రగిరిలో రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి.15వ రోజు గురువారం రిలే నిరాహార దీక్షలో ఎస్టి సోదరులు, సోదరీమణులు, నాయకులు, యువత చేస్తున్న దీక్షలో నాని పాల్గొన్నారు. బంజారా, యానాది సంఘం కళాకారులు ప్రత్యేక వాయిద్యాలతో నిరసన తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు ప్రభుత్వంపై,పాలనపై సరైన అవగాహన లేకపోవడంతో గత ఎన్నికలలో ఆయనను దూరం చేసుకున్నామని ఎస్టి నాయకులు పేర్కొన్నారు. ఎస్టి నిధులను సైతం కాజేసిన ఘనుడు జగన్ అని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకొని తీరుతాము శపథం చేసారు. చంద్రబాబుతోనే మేమంతా పులివర్తి నానితోనే మేమంతా అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు యువత పాల్గొన్నారు.

ఇద్దరు గంజాయి స్మగ్లర్లు అరెస్టు

విశాలాంధ్ర-నాయుడుపేట : నాయుడుపేట సెబ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్ యు వి యస్ ప్రసాద్ తన కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంజాయి స్మగ్లర్లను ప్రవేశపెట్టారు. బుధవారం ఉదయం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జిల్లా అధికారి ఎ.రాజేంద్ర కు వచ్చిన ఖచ్చితమైన ముందస్తు సమాచారం మేరకు, ఆయన పర్యవేక్షణలో నాయుడుపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఆర్ యు వి యస్ ప్రసాద్,నాయుడుపేట స్టేషన్ సిబ్బంది నాయుడుపేట మండలం ఓజిలి క్రాస్ రోడ్డు వద్ద వాహనముల తనిఖీ చేయుచుండగా విజయవాడ నుండి బెంగుళూరు వెళ్ళు ప్రైవేటు ట్రావెల్స్ బస్సు నందు అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరి వ్యక్తులను గుర్తించి, వారిని శోదాచేయగా వారి వద్ద ఉన్న బాగులలో 10.5 కిలోల గంజాయిని కనుగొన్నామని అన్నారు.వెంటనే అప్రమత్తమైన తమ సిబ్బంది వారిని పట్టుకుని విచారించగా గంజాయిని విశాఖపట్నం నందు కొనుగోలు చేసి, సదరు గంజాయిని బెంగుళూరు నందు అధిక ధరలకు విక్రయించ్చదానికి తీసుకువెళ్ళు తున్నారు అని తెలిపినారు. సులభంగా డబ్బులు సంపాదించుటకు అలవాటు పడిన బెంగళూరు నగరానికి చెందిన చేతన్,సైఫుల్లా ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. మరో నిందితుడు సుధాకర్ ఈ ఇద్దరు వ్యక్తులతో కలిసి ఒక ముఠాగా ఏర్పడి గత రెండు సంవత్సరములుగా స్మగ్లింగ్ వ్యాపారానికి పాల్పడుతున్నట్లు తమ ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. వీరిపై వేరే గంజాయి కేసులు ఏమైనా ఉన్నవా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. ఈకేసు వ్యవహారంలో ఆది నుండి అంతం వరకూ ప్రమేయం ఉన్న అందరి గురించి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పోలీసు,స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సమిష్టిగా గంజాయి పై ఉక్కుపాదం మోపి 260 గంజాయి కేసులలో 732 నేరస్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నాలుగు కోట్ల విలువైన 3604 కేజీల గంజాయిని స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో నాయుడుపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్ యు వి యస్ ప్రసాద్, సబ్-ఇన్స్పెక్టర్ ఓ ప్రతాప్ కుమార్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు హిటాచీల సీజ్

విశాలాంధ్ర- గూడూరు : గూడూరు మండలం కొమ్మ నేటూరు గ్రామంలో అక్రమంగా క్వార్ట్జ్ తవ్వుతున్న హిటాచీలను ఆర్డీఓ కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్ఐ, వీఆర్ఓలు దాడులు నిర్వహించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ తెల్లరాయి అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును అందరం ఖండిద్దాం
-జనసేన ఇన్ ఛార్జి వినుత కోటా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ప్రతి ఒక్కరూ ఖండించాలని జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా పిలుపునిచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో టీడీపీ నేతలు చేస్తున్న రిలేదీక్షలకు మొట్టమొదట సారిగా గురువారం ఆమె సంఘీభావం తెలియచేశారు. టీడీపీ నేతలతో పాటు రిలేదీక్షల్లో కూర్చున్నారు. ఈ సందర్భంగా వినుత కోటా మాట్లాడుతూ ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బీసీ సంఘం నాయకులు, టీడీపీ ఇంఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేస్తున్న నిరసన దీక్షకు ఆ పార్టీ నేతల ఆహ్వానం మేరకు సంఘీభావం తెలుపుతన్నట్లు చెప్పారు. ఈ దీక్షల్లో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్యక్షుడు తోట గణేష్, నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ కావాలి శివకుమార్, ప్రధాన కార్యదర్శులు పేట చిరంజీవి, ముదుసు గణేష్, పేట చంద్ర శేఖర్, నితీష్ కుమార్, వెంకటరమణ యాదవ్ , దినేష్, అరుణ్ రెడ్డి, తులసీ రామ్ , సింగమల గోపి , చందు యాదవ్ జనసైనికులు పాల్గొన్నారు.

ఎంపీఎల్ నాగేశ్వరరావుకు ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎంపీఎల్ నాగేశ్వరరావుకు గురువారం ముక్కంటి తీర్థ ప్రసాదాలు అందించారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం తిరుపతికి విచ్చేసిన డాక్టర్ నాగేశ్వరరావును ఎన్‌సీఆర్‌సీ ఏపీ డిప్యూటీ చైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి, రాష్ట్ర కో-ఆర్డినేటరు ఆదురు బాలాజీ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముక్కటి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ప్రతినిధులు చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి చర్చించారు.

మృతుల కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని చెంచులక్ష్మీ కాలనీకి చెందిన జి. కాళయ్య, ముత్యాలమ్మగుడివీధికి చెందిన ఎస్.మహబూబ్ బాషా అనే వారు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి రూ.10వేల వంతున ఆర్థిక సాయం చేశారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి స్వయంగా మృతుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఆ కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గోరా, మాజీ కౌన్సిలర్ లత, బాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో నూతన ఇళ్లకు గృహప్రవేశం

విశాలాంధ్ర-వరదయ్యపాలెం : జగనన్న కలల స్వరాజ్యం కొనేటి ఆది మూలం ఆశయంతో వైఎస్ఆర్సిపి వరదయ్య పాలెం మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి మరియు రాచెర్ల గ్రామ సచివాలయం కన్వీనర్ కాంట్రాక్టర్ గిరి ప్రసాద్, స్థానిక రాచర్ల ఎంపీటీసీ సామర్ల భువనేశ్వరి హరి, మండల రైతు భరోసా కార్యదర్శి మురళి నాయుడు ఆధ్వర్యంలోఇంటిని నిర్మించి పేదల సంక్షేమమే ధ్యేయంగా చేస్తున్న ప్రభుత్వం ఆశను నెర వేర్చి నిర్మించిన గృహ ప్రవేశం ఈ కార్యక్రమంలో మరధ వాడ మాజీ సర్పంచ్ శివ, చిన్నపండురు జేసి ఎస్ కన్వీనర్ మాధవయ్య, రాచర్ల సీనియర్ నాయకులు భూషణం ,తొండ సురేష్ మునిస్వామి, బాలరాజు , మార్కెట్ కమిటీ మెంబర్ సునీల్, ఆర్ రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

నేడు 29న పౌర్ణమి గరుడ సేవ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: భాద్రపదమాస పౌర్ణమి గరుడసేవ తిరుమలలో సెప్టెంబరు 29న జరుగనుంది.ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు.

తిరుమల ది సెవెన్ హిల్స్ ఆఫ్ సాల్వేషన్
పుస్తకాన్ని ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుమల ది సెవెన్ హిల్స్ ఆఫ్ సాల్వేషన్ పేరుతో ది హిందూ ఆంగ్ల దినపత్రిక ముద్రించిన పుస్తకాన్ని గురువారం చెన్నై సమాచార కేంద్రం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ఆవిష్కరించారు. తిరుమల చరిత్ర, విశేషాలతో ఈ పుస్తకం (కాఫీ టేబుల్ బుక్) ముద్రించారు.చెన్నై స్థానిక సలహా మండలి చైర్మన్ శేఖర్ రెడ్డి, ది హిందూ సిఈవో నవనీత్, బిజినెస్ లైన్ ఎడిటర్ రఘువీర్ శ్రీనివాసన్, మ్యాగజైన్స్, ప్రత్యేక ప్రచురణల విభాగం హెడ్ ఆర్. శ్రీనివాసన్, తమిళనాడు సర్క్యులేషన్ విభాగం సీనియర్ జనరల్ మేనేజర్ బాబు విజయ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బిసి నేతల దీక్ష విరమణ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును ఖండిస్తూ ఈరోజు తెలుగుదేశం పార్టీకి చెందిన బిసి విభాగం ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలో జరిగిన సామూహిక రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావుకు నిమ్మరసం తాగించి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు చెంచయ్య నాయుడు, యస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదిపాకుల గోపీ, శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, బిసి విభాగం పట్టణ అధ్యక్షుడు పోలూరు శ్రీనివాసులు రెడ్డి, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు కార్యదర్శి అస్మత్, యస్సీ విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు చుక్కల రమేష్, రవీంద్రబాబు, చింతగింజల సునీల్ తదితరులు పాల్గొన్నారు.